
రేకొండలో కార్యకర్తలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీశ్ కుమార్


ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు, ప్రజలు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- 'కాళేశ్వరం' జలాలతో పడావు భూములు సస్యశ్యామలం
- అసైన్డ్ భూములకు పట్టాలిచ్చేందుకు కృషి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్ కుమార్
- చిగురుమామిడి మండలంలో ప్రచారం

చిగురుమామిడి, అక్టోబర్ 29 : బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి వేగంగా సాగుతున్నదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీఆర్ఎస్ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. చిగురుమామిడి మండలంలోని రేకొండ, బొమ్మనపల్లి, సుందరగిరి, ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ హుస్నాబాద్ ఇన్‌చార్జి, మాజీ మంత్రి పెద్దిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడింద న్నారు. మెట్టప్రాంతమైన చిగురుమామిడి మండలానికి 'కాళేశ్వరం' జలాలను అందించి, బీడు భూములను సైతం సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే న్నారు. రేకొండ చెరువు గతంలో నీరు లేక ఎండిపోయే దని, నేడు నిండుగా కళకళలాడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములు ఉన్నవారందరికీ పట్టాలు ఇచ్చేలా కృషి చేస్తామన్నారు.

**సీఎం కేసీఆర్‌ను బొమ్మనపల్లికి తీసుకొస్తా..**

తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన బొమ్మనపల్లి అంటే సీఎం కేసీఆర్‌కు ఎంతో అభిమాన మని, ఇదే విషయాన్ని ఆయన పలు సందర్భాల్లో గుర్తు చేశారని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ తెలిపారు. గ్రామంలోని పలువురి పేర్లు సైతం సీఎం ప్రస్తావించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయిన వెంటనే బొమ్మనపల్లికి తీసుకువస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.

**అడుగడుగునా నీరాజనం**

ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు ఆయా గ్రామాల్లో గౌడ, కురుమ, యాదవ, కుమ్మరి తదితర కులస్తులు అడుగడుగునా డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, మహిళా అధ్యక్షురాలు అందె సుజాత, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు సాంబారి కొమురయ్య, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ పేసుకుల తిరుపతి, జిల్లా నాయకులు పస్నూల శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్‌లు పిట్టల రజిత, కానుగంటి భూమ్‌రెడ్డి, చెప్యాల మమత, పెద్దపల్లి భవాని, ఎంపీటీసీలు కొత్తూరు సంధ్య, మిట్టపల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు బిల్ల వెంకట్‌రెడ్డి, కత్తుల రమేశ్, కొమ్ము కొమురయ్య, రాగుల వెంకటయ్య, తోడేటి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత, సింగిల్ వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, రామోజు కృష్ణమాచారి, కొత్త కైలాసం పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం మండల కమిటీ ఎన్నిక

కమలాపూర్, అక్టోబర్ 29 : వడ్డెర సంఘం మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పూజారి సదానందం, ఉపాధ్యక్షులుగా బొంత శ్రీనివాస్, శివరాత్రి లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి విజేందర్, కార్యదర్శులుగా పల్లపు కుమారస్వామి, పల్లపు శ్రీను, సంపంగి యాకస్వామి, ఒర్సు తిరుపతి, శివరాత్రి రాకేశ్, గౌరవ సలహాదారులు ఆలకుంట నర్సింహులు, కస్తూరి ముత్యాలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం బాధ్యులు తెలిపారు.

## 'పశ్చిమ'లో ఓటు హక్కు వినియోగంపై ప్రచారం

హనుమకొండ, అక్టోబర్ 29 : ఓటరు నమోదు, ఓటు అవగాహన, వినియోగంపై ఆదివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో అధికారులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్వీప్ నోడల్ అధికారి హరిప్రసాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని రాజాజీ నగర్, రాంనగర్, కేఎల్ఎన్ రెడ్డి కాలనీ, గోకుల్ నగర్, సమ్మయ్య నగర్‌లో కళాజాతా బృందాలతో కలిసి ఇంటింటా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు చైతన్యవంతులుగా ఉండాలన్నారు. ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా లొంగవద్దన్నారు. ఓటు అనేది బ్రహ్మాస్త్రంలాంటిదన్నారు. దేశాన్ని ప్రభావితం చేసే శక్తి ఓటుకు ఉంటుందన్నారు. దేశంలోని ప్రజలందరికీ ఓటు విలువ సమానంగా ఉంటుందని తెలిపారు. ఓటు దుర్వినియోగం చేయవద్దని సూచించారు. ఇప్పటికైనా ఎవరైనా ఓటరుగా నమోదు చేసుకోకపోతే ఈ నెల 31 వరకు నమోదు చేసుకొనే అవకాశం ఉందన్నారు. ఓటింగ్‌లో జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు ఓటర్లు సహకరించాలని కోరారు. పోలింగ్ స్టేషన్ వద్ద ఓటరు అసిస్టెంట్ బూత్‌ను ఏర్పాటు చేస్తామని, ఏదైనా సందేహం ఉంటే అందులో సంప్రదించవచ్చని ఆయన వివరించారు.



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారి హరిప్రసాద్

## జోరందుకున్న వరి కోతలు



భీంపల్లిలో వరి కోస్తున్న వరికోత యంత్రం, (ఇన్‌సెట్‌లో) ఉప్పల్-జమ్మికుంట రహదారిపై ధాన్యం ఆరబోసిన రైతులు

కమలాపూర్, అక్టోబర్ 29 : మండలంలోని ఉప్పల్, భీంపల్లి, కన్నూరు, గుండేడు, మర్రిపెల్లిగూడెం, గూడూరు, కమలాపూర్, కానిపర్తి, శంభునిపల్లి, దేశరాజ్‌పల్లి, అంబాల తదితర గ్రామాల్లో వరికోతలు జోరందుకున్నాయి. వ్యవసాయబావుల కింద సాగు చేసిన దొడ్డు రకం వరి కోతకు రావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వరి కోతలు మొదలు కావడంతో రైతులు రహదారులపై ధాన్యం పోసి ఆరబెడుతున్నారు. ఆరబెట్టిన వరిధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు కొన్ని గ్రామాల్లో ప్రారంభం కాకపోయినా రైస్‌మిల్లర్లు నేరుగా కొనుగోలు చేస్తుండడంతో రైతులు ధాన్యం తరలిస్తున్నారు. సాగునీరు పుష్కలంగా ఉండడంతో ఈ వానకాలం సాగు పెరిగి, ధాన్యం దిగుబడి పెరిగే అవకాశం ఉంది.

## అండర్ రైల్వేగేట్ జోన్‌లో రెండు రోజులు తాగునీటి సరఫరా బంద్

వరంగల్, అక్టోబర్ 29 : ధర్మసాగర్‌లోని మిషన్ భగీరథ 60 ఎంఎల్‌డీ ఫిల్టర్ బెడ్‌లో నిర్వహణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో అండర్ రైల్వేగేట్ జోన్ పరిధిలో రెండు రోజులు (సోమ,మంగళ) తాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్లు బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ రైల్వేగేట్ జోన్ పరిధిలోని కరీమాబాద్, శివనగర్, రంగశాయిపేట, శంభునిపేట, తిమ్మాపూర్, సింగారం, మామునూరు, బొల్లికుంట, శాకరాశికుంట, ఎస్ఆర్ఆర్‌తోట, ఏకశిలనగర్, కాశీకుంట, ఖిలావరంగల్, దూపకుంట, వసంతాపూర్, స్తంభంపల్లి, నక్కలపల్లి, లక్ష్మీపురం, భట్టుపల్లి, కడిపికొండ, రాంపూర్, మడికొండ, దేవన్నపేట ప్రాంతాల్లో తాగునీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.


'మనసందుకో సున్నితం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

## సామాజిక అంశాలతో అంజనీదేవి కవితలు

**ప్రముఖ కవయిత్రి కాత్యాయనీ విద్మహే**

పోచమ్మమైదాన్, అక్టోబర్ 29 : ఓరుగల్లు కవయిత్రి అంజనీదేవి కవిత్వంలో వివిధ సామాజిక అంశాలతో చక్కని కవితలు ఉన్నాయని ప్రముఖ కవయిత్రి కాత్యాయనీ విద్మహే అన్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రాథమిక పాఠశాల సెమినార్ హాల్‌లో కవయిత్రి, ఉపాధ్యాయురాలు బిట్ల అంజనీదేవి రచించిన తొలి కవితా సంపుటి 'మనసందుకో సున్నితం'ను ఆదివారం ఆవిష్కరించారు. శ్రీలేఖ సాహితీ సంస్థ అధ్యక్షుడు శ్రీరంగస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాత్యాయనీ విద్మహే మాట్లాడుతూ.. ఓరుగల్లులోని మరో కవయిత్రి తన రచనల ద్వారా స్త్రీ అస్తిత్వ ప్రకటనతో రావడం ఆనందంగా ఉందన్నారు. ఆమె రాసిన కవితలు పరిశీలిస్తే తన భావజాలం అర్థమవుతుందన్నారు. పుస్తకాన్ని సమీక్షించిన కవయిత్రి కాళ్ల మాట్లాడుతూ అన్ని రంగాల్లో మాదిరిగా సాహిత్యరంగంలో కూడా మహిళలు వివక్షకు గురయ్యారన్నారు. ఎంతో మంది మహిళలు కొట్లాడే భావనలను, సృజనాత్మకతను కాగితం మీదకు తేలేకపోతున్నారన్నారు. కవిత్వం టైంపాస్ వ్యవహారం కాదని, ఒక దృక్పథంతో రచనలు చేయడం అనేది తగిన అవగాహన, ఆచరణ నుంచే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో కవులు పొట్లపల్లి శ్రీనివాసరావు, కొమర్రాజు రామలక్ష్మి, బిల్ల మహేందర్, ఉప్పులయ్య, అస్నాల శ్రీనివాస్, పీ చంద్, డాక్టర్ బండారు సుజాత, వకుల వాసు, గట్టు రాధిక, అనిత, మాదారపు వాణిశ్రీ, లింగారెడ్డి, తాటిపాముల రమేశ్, ప్రదీప్, సుదర్శన్, శ్రీమన్నారాయణ, అడప రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.


మహాజనసభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

## విశ్వకర్మ మహాజన సభను విజయవంతం చేయాలి

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 29 : హైదరాబాద్ ఉప్పల్ బగాయత్‌లో నవంబర్ 5న నిర్వహించనున్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మహాజన సభను విజయవంతం చేయాలని రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండలో జరిగిన సమావేశంలో సభకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఈ మహాజన సభ ద్వారా పలు సమస్యలను రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సంఘీయులు సభకు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. సమావేశంలో హనుమకొండ జిల్లా సంఘం అధ్యక్షుడు అలుగోజు కృష్ణమూర్తి, జిల్లా వోపా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజు, రాష్ట్ర, జిల్లా నాయకులు పెండోట చక్రపాణి, వీణవంక సదానందం, గజ్జెల వీరన్న, రాళ్లబండి వీరాచారి, తంగెళ్లపల్లి జయసేన, శ్రీరామోజు నాగసోమేశ్వరాచారి, డాక్టర్ పాడిచెట్టి విష్ణువర్ధన్, సిద్ధోజు వీరన్న, ములుకోజు ప్రకాశం, కర్రోజు లింగాచారి, గజ్జెల చక్రపాణి, మారేడు పాక రమేశ్, సంగోజు మోహన్, జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ వలబోజు మోహన్‌రావు, మహారాజు భరత్, దుంపేటి చిన్నరాజు, మహబూబాబాద్ జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు లింగోజు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.